జాకీర్ హుస్సేన్
కన్నుమూత

అమెరికాలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన తబలా మేస్త్రో

› 7 భారత శాస్త్రీయ సంగీతంలో తనదైన ముద్ర




# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


సోమవారం MONDAY 16.12.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 191 ‖ వెల (Price) రూ.6.50


ధనుర్మాసం ప్రారంభం

సూర్యోదయం: 6-39, సూర్యాస్తమయం: 5-45. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: పాడ్యమి పగలు 2-31 వరకు. నక్షత్రం: ఆరుద్ర రాత్రి 1-13 వరకు. వర్జ్యం: ఉదయం 10-21 నుంచి పగలు 11-53 వరకు. రాహుకాలం: ఉదయం 8-02 నుంచి ఉదయం 9-25 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-33 నుంచి పగలు 1-18 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-46 నుంచి పగలు 3-30 వరకు. అమృతకాలం: పగలు 3-41 నుంచి సాయంత్రం 5-12 వరకు.


PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline







## కేసీఆర్ కోటి ఎకరాల ఎవుసం

# కాంగ్రెస్ కోటి అబద్ధాల మోసం

## లక్ష కోట్లకు పెరిగిన తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తుల సంపద

*రెక్కలిరిగిన రైతులు.. డొక్కలెండిన పశువులు.. బీళ్లు బారిన భూములు.. నోళ్లు తెరిచిన బావులు.. పడావు పొలాలు.. కరెంటు పడిగాపులు.. బాయి కాడ జాగారాలు.. చెప్పుల బారులు.. వలసల వలపోతలు.. బక్క రైతు బలవన్మరణాలు.. 60 ఏండ్ల కాంగ్రెస్ ఏలుబడిలో తెలంగాణ పరిస్థితి ఇదే!. 'రోటీ.. కపడా' అంటూ ఓటి మాటలతో ఉన్న గోచీనీ ఊడగొట్టింది కాంగ్రెస్. దేశమంతా రైతులు సాగుసంక్షోభంతో సంఘర్షణ సాగిస్తుంటే.. తెలంగాణ రైతన్న మాత్రం సమైక్య పాలకులతోనూ పోరాడాల్సి వచ్చింది.*

*కేసీఆర్ రూపంలో కాలం కలిసివచ్చినప్పుడు.. కాళేశ్వరమనే నీళ్లు, కరెంటు అనే ఊతం దొరికినప్పుడు.. మోడువారిని చెట్టు లాంటి తెలంగాణ వ్యవసాయ రంగం కూడా పచ్చగా చిగురించింది. నాడు కాంగ్రెస్ పాలనలో పురుగులమందే పెరుగన్నమైతే.. కేసీఆర్ ఆ పెరుగన్నాన్ని పరమాన్నంగా మార్చాడు. తెలంగాణను 'రైస్ బౌల్ ఆఫ్ ఇండియా'గా నిలిపాడు. కేసీఆర్ సాగు సంస్కరణలను రిజర్వ్‌బ్యాంక్ తన తాజా నివేదికలో ఎలుగెత్తి చాటింది. పదేండ్లలో సాగు విస్తీర్ణం 231 శాతం పెరిగింది. ధాన్యం దిగుబడి 280శాతం వృద్ధిచెందింది. మడి తడిపేందుకూ దుఃఖపడిన సందర్భం నుంచి మూడు పంటలకు సరిపోయే కోటి ఎకరాలకు నీళ్లందించే గొప్ప సంపద సృష్టించుకున్నాం. ఆహారోత్పత్తుల్లో రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచింది.*

### దశాబ్ది సాగు ప్రగతిని కండ్లకు కట్టిన రిజర్వ్‌బ్యాంక్ నివేదిక



- ఆరుదశాబ్దాల ఉమ్మడి పాలనలో కునారిల్లిన తెలంగాణ వ్యవసాయరంగం
- పదేండ్లు రైతు కేంద్రంగా పాలన.. కేసీఆర్ హయాంలో పండుగలా సాగు
- అబద్ధాలను ప్రచారంలో పెట్టి అన్నదాతను ఆగం చేసిన కాంగ్రెస్
- తప్పుడు ప్రచారాన్ని పటాపంచలు చేసిన ఆర్బీఐ తాజా నివేదిక
- ఆహార ఉత్పత్తుల్లో దేశంలోనే అగ్రగామిగా ఎదిగిన తెలంగాణ
- సాగు విస్తీర్ణం 231 శాతం, ధాన్యం ఉత్పత్తి 280 శాతం వృద్ధి
- ఏడాది కాలంలో ఎవుసాన్ని ఆగం పట్టించిన కాంగ్రెస్ సర్కారు
- రైతుబంధుకు ఎగనామం... ధాన్యం కొనుగోళ్లు ఆగమాగం
- సరిపడా ఎరువులు, కరెంట్, సాగు నీళ్లివ్వలేక సతమతం
- కాళేశ్వరంపై కక్షతో రాష్ట్రాన్ని ఎడారిగా మార్చే కుతంత్రం

*పచ్చని పంట చేనును, పుట్లకొద్దీ వడ్లరాశిని, నవ్వుతున్న రైతును చూస్తే 'రోటీ-కపడా..' రోతపాట బ్యాచ్ తట్టుకోలేకపోయింది. 'సాగు ఆగమైంది', 'కేసీఆర్ అన్నదాతల్ని పట్టించుకోలేదు' 'నమ్మండి.. అంతా ధ్వంసమైపోయింది' అంటూ హిప్నటైజ్ చేసేందుకు కాంగ్రెస్ శతవిధాలా ప్రయత్నించింది. అబద్ధాలన్నీ పేర్చి చేసిన గారడీని నమ్మి కాడి పడేసిన వాళ్లూ ఉన్నారు. పాల సముద్రమైనా సరే.. పగిలిపోవడానికి చిన్న చింతపండు ముక్క చాలదా? అమృత కలశాన్ని గరళమయం చేసేందుకు ఒక్క విషపుచుక్క చాలదా? ఇది కదా 'ఫుడ్ పాయిజన్'!!!*

› 2

*కేసీఆర్ దిద్దిన ఎవుసానికి కితాబిచ్చి, కాంగ్రెస్ రుద్దిన అబద్ధాలను ఎండగట్టింది ఆర్బీ ఐ నివేదిక.*
*తెలంగాణ సాధించిన సాగు విప్లవం విలువెంతో ఇప్పటికైనా వెల్లడైందని సంతోషించాలా?!*
*ఆ స్వర్ణయుగాన్ని సత్తురేకు కోసం వదిలేసుకుని, మోసపోయిన రైతును చూసి బాధపడాలా?!*

ఆర్బీఐ ముద్ర

పదేండ్లలో పెరిగిన సాగు విస్తీర్ణం **231%**

ధాన్యం ఉత్పత్తిలో వృద్ధి **280%**

కేసీఆర్ హయాంలో తగ్గిన రైతు బలవన్మరణాలు 84 శాతం


**74.80%** తెలంగాణలో అన్ని పంటల సాగు విస్తీర్ణంలో పెరుగుదల

పదేండ్లలో పంట ఉత్పత్తుల విలువ **6.69 లక్షల కోట్లు**

కేసీఆర్ పాలనలో కొత్తగా 156% పెరిగిన తెలంగాణ సాగునీటి పారకం

ప్రభుత్వమే రైతుల దగ్గర కొన్న వడ్లు **737** లక్షల టన్నులు

కేసీఆర్ సర్కారు అందించిన రైతుబంధు పెట్టుబడి సాయం **రూ.73 వేల కోట్లు**




## కరీనంగా గ్రూప్-2

- ఏకంగా ఆస్కార్ పరిజ్ఞానంపై ప్రశ్నలు
- నిడివి పెద్దది కావడంతో సరిపోని సమయం › 12
- 54% అభ్యర్థుల డుమ్మా
- ఆర్ఆర్‌బీ పరీక్ష కారణంగా పెరిగిన గైర్హాజరు శాతం

## ఒక్క టర్మ్‌కే 'స్థానిక' కోటా!

- రేపు అసెంబ్లీ ముందుకు బిల్లు
- ఇద్దరు పిల్లల నిబంధనలోనూ ప్రభుత్వం మార్పులు
- నేడు ఆమోదించనున్న రాష్ట్ర మంత్రివర్గం › 12

## రాష్ట్రంపై చలిపంజా

- భారీగా పడిపోయిన ఉష్ణోగ్రత
- ఆదిలాబాద్ జిల్లా భీంపూర్‌లో 6.3 డిగ్రీలుగా నమోదు › 12
- 12 జిల్లాల్లో సింగిల్ డిజిట్


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| | | |
|---|---|---|
| 12 Eggs | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| | 101 | 178 |
| Retail Rate | Retail Live Bird kg | Skin Less kg |
| ₹ 85 | 123 | 203 |

Conditions Apply.
Issued in the interest of consumers


• **కేసీఆర్ ఇండ్లకు కాంగ్రెస్ రంగులు**



*కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన నియామకాలను, నిర్మాణాలను 'నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు' అన్నట్టుగా తన ఖాతాలో వేసుకుంటున్న కాంగ్రెస్ సర్కార్.. డబుల్ బెడ్‌రూం ఇండ్లపైనా తన రంగు బయటపెట్టుకుంటున్నది. ఖమ్మం జిల్లా భద్రాచలంలో గతంలోనే పూర్తయిన డబుల్ ఇండ్లకు తాజాగా ఇలా 'మూడు' రంగులు వేసింది.*

# ఆంధ్రా వడ్లకు బోనస్!

**దళారులతో దోస్తీ.. బోనస్ కోసం భారీగా తరలింపు**

**తెనాలి, విజయవాడ కేంద్రంగా అక్రమ వ్యాపారం**

**చెరువుమాధారం, వల్లభి గ్రామాల్లో అడ్డుకున్న రైతులు**

కూసుమంచి (నేలకొండపల్లి)/ముదిగొండ, డిసెంబర్ 15 : ఆంధ్రా ధాన్యం తెలంగాణలోకి అక్రమంగా ప్రవేశిస్తున్నది. ఏకంగా వందలాది లారీల్లో అక్రమ మార్గాల్లో వస్తున్నది. తెలంగాణలో వరి ధాన్యానికి క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తుండటం, ఇందుకు › **6వ పేజీలో**



ఖమ్మం జిల్లా చెరువుమాధారం రైతులు అడ్డుకోవడంతో నిలిచిన ఆంధ్రా ధాన్యం లారీలు

# ప్లేటు భోజనం 32 వేలు?

- సీఎం రేవంత్‌రెడ్డి సహా వందమందికి ఖర్చు రూ.32 లక్షలు
- వేములవాడ రాజన్న గుడికి బిల్లులు పంపిన తాజ్‌కృష్ణ
- ఆలయ చైర్మన్ చాంబర్‌నే హోటల్‌గా మార్చేసిన సిబ్బంది
- ఒక్కో పట్టు పంచెకు పదివేలు ఖర్చు పెట్టిన అధికారులు
- తాగే గ్లాస్ నుంచి టేబుల్ వరకు విందుకోసం కొనుగోలు
- రాజన్న దర్శనంతో కలిపి మొత్తం ఖర్చు కోటీ 70 లక్షలు!
- బిల్లు మొత్తం ఆలయమే చెల్లించాలని ఉన్నతాధికారి ఒత్తిడి
- సిరిసిల్ల కలెక్టర్ వద్దకు చేరిన ఫైలు.. తెరపైకి పంచాయితీ

కరీంనగర్, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ వేములవాడ: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయనతోపాటు వచ్చిన మంత్రులు, అధికారులు, ఇతర వీపీఐల భోజనాల కోసం పెట్టిన ఖర్చు అక్షరాలా రూ.32 లక్షలు! మొత్తంగా వంద మందికి భోజనాలు! అంటే ఒక్కొక్కరి భోజనానికి పెట్టిన ఖర్చు సగటున రూ.32 వేలు!! ఇదేదో బడాబాబుల ఇండ్లలో జరిగిన ప్రైవేట్ ఫంక్షన్ తాలూకా ఖర్చు అనుకుంటే పొరపాటు. ఇది సాక్షాత్తు వేములవాడ రాజన్న ఆలయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి సందర్శించిన సందర్భంగా కేవలం భోజనాల కోసం పెట్టిన ఖర్చు! అక్కడ వంద మందికి భోజన ఏర్పాట్లు చేసిన హైదరాబాద్‌కు › **8వ పేజీలో**



# ఆ వ్యాపారిపై అంత ప్రేమేంది?!

**మల్టీనేషనల్ వ్యాపారవేత్త, ముఖ్యనేత మధ్య బంధంపై రాహుల్‌గాంధీ ఆరా!**

**తిరుగుబాటు వస్తున్నా రామన్నపేట సిమెంటు ఫ్యాక్టరీపై ఎందుకంత ప్రేమ?**

**ఫ్యూచర్ సిటీలో సంస్థ ప్రమేయం పైనా వివరాలు తెలుసుకున్న కాంగ్రెస్ నేత**

**భట్టి, రాహుల్ రహస్య కలయికపై గాంధీభవన్ వర్గాల్లో జోరుగా చర్చలు**



హైదరాబాద్, డిసెంబర్ 15( నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో రహస్యంగా కలుసుకోవడం వెనుక పెద్ద కథే ఉన్నదని ఆ పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. రాష్ట్రంలోని ముఖ్య నేతలకు, మల్టీనేషనల్ కంపెనీ వ్యాపారవేత్తకు మధ్య ఉన్న అనుబంధం, తెలంగాణలో ఆ గ్రూప్ పెట్టుబడుల మీదనే వీరి మధ్య ప్రధానంగా చర్చ జరిగినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఫ్యూచర్‌సిటీలో ఏమి జరుగుతున్నదో పక్కా వివరాలు కావాలని రాహుల్‌గాంధీ అడిగి తీసుకున్నట్టు సమాచారం. రాహుల్‌గాంధీ అడిగిన అన్ని వివరాలను ఉప ముఖ్యమంత్రి తన వద్ద ఉన్న ఆధారాలతో వివరించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇద్దరూ కలిసే ఢిల్లీ వెళ్లేవారు. ఎవరిని కలవాలన్నా ఒకే కారులో వెళ్లి వచ్చేవారు. హైదరాబాద్‌కు కూడా కలిసే వచ్చేవారు. కానీ, ఈసారి ఇద్దరూ వేర్వేరుగా ఢిల్లీకి వెళ్లడం కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశం అయింది. బంధువుల పెండ్లికి రాజస్థాన్ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి.. › **5వ పేజీలో**

# లగచర్ల రైతుకు బెయిల్ ఎప్పుడు?

**34 రోజులుగా జైల్లోనే అన్నదాతలు**

- కుంటిసాకులతో బెయిల్ రాకుండా అడ్డుకుంటున్న రేవంత్ సర్కారు?
- చార్జిషీట్ వేయకుండా వాయిదాలు!
- వీళ్లెన్ని రోజులు జైల్లో ఉంచాలనే పట్టు
- ప్రభుత్వ తీరుపై ఎల్లెడలా ఆగ్రహం
- అన్నదాతలకు అన్యాయంపై సామాజిక మాధ్యమాల్లో విస్తృత చర్చ

హైదరాబాద్, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ): బలవంతపు భూసేకరణను వ్యతిరేకిస్తూ ఆందోళనకు దిగిన లగచర్ల రైతులు దాదాపు 34 రోజులుగా జైలులోనే మగ్గుతున్నారు. బెయిల్ కోసం విపరీతంగా శ్రమిస్తున్నా ఫలితం లేకుండా పోతున్నది. ప్రముఖుల విషయంలో గంటల వ్యవధిలోనే లభిస్తున్న బెయిలు వీరి విషయానికి వచ్చేసరికి ఆలస్యం అవుతుండటం వెనక ప్రభుత్వ కుట్ర దాగి ఉందన్న చర్చ సోషల్ మీడియాలో జోరుగా సాగుతున్నది. ఫార్మా సిటీ ఏర్పాటు కోసమంటూ ప్రభుత్వం వికారాబాద్ జిల్లాలో భూసేకరణ చేపట్టింది. తమకు జీవనాధారం లేకుండా పోతున్నదని ఆందోళన చెందుతూ లగచర్ల గ్రామానికి చెందిన 24మంది రైతులు ప్రభుత్వం నిర్వహించిన › **6వ పేజీలో**